మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

కోర్టుచౌరస్తా, మార్చి 7: మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, మహిళలు పురుషులు చేసే ప్రతి పనినీ నేడు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలు మానసికంగా బలంగా ఉన్నప్పుడే మరింత రాణించగలరన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.వి రాజ్‌మార్, కార్యదర్శి బేతి మహేందర్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, జిల్లా న్యాయమూర్తులు, మేజిస్ట్రేట్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామాన్ని విలీనం చేయొద్దు

హుజూరాబాద్, మార్చి 7: మండలంలోని రంగాపూర్ గ్రామాన్ని మున్సిపల్‌లో విలీనం చేయొద్దని ఆ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందించారు. మున్సిపల్‌లో విలీనం చేస్తే ఉపాధి హామీ పథకం వర్తించదని, దీంతో తమ గ్రామంలో ఉన్న కూలీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

సెలవుల్లో నగర కమిషనర్

కార్పొరేషన్, మార్చి 7: కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం నుంచి సెలవులో వెళ్లారు. తన వ్యక్తిగత పనుల నిమిత్తం ఈనెల 14 వరకు సెలవు పెట్టారు. ఈ క్రమంలో ఇన్‌చార్జి బాధ్యతలను అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌కి అప్పగించారు.

విద్యార్థులకు పెన్నుల వితరణ

రామడుగు, మార్చి 7 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలతో పాటు స్థానిక మోడల్‌స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు శ్రీనివాసులు సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఊట్కూరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసంస్థ ప్రతినిధి అవధూత శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం పద్మజ, ఇన్‌చార్జి హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐఎంఏ ఆధ్వర్యంలో వాక్‌థాన్

విద్యానగర్, మార్చి 7: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కరీంనగర్ ఐఎంఏ బ్రాంచి ఆధ్వర్యంలో నగరంలోని ఐఎంఏ హాల్ నుంచి తెలంగాణచౌక్ వరకు సాయంత్రం 5.30 గంటలకు వాక్‌థాన్ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ఎన మల్ల నరేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మోడల్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

చిగురుమామిడి, మార్చి 7: మోడల్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తుల గడువు 20 తేదీకి పొడిగించినట్లు ముల్కనూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం http://telanganams.cgg.gov.in/ వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా శ్రీ పోతరవేని సురేష్, S/o. నర్సయ్య, R/o. 3-32, ఈదులగుట్టపల్లి గ్రామము, మానకొండూర్ మండలం, కరీంనగర్ జిల్లా గారు, కరీంనగర్ జిల్లా, మానకొండూర్ మండలం, ఈదులగుట్టపల్లి గ్రామము నందు 333.33 చ.గజములలో నిర్మితమైన గృహము ఇ.నెం. 3-32 గల దానిని నా క్లయింట్ DCB Bank Ltd, Rekurthi Branch వారికి తనఖా పెట్టి లోన్ తీసుకొనుచున్నాడు. లోగడ ఇట్టి ఇంటిని శ్రీ పోతరవేని సురేష్ గారు శ్రీ పోతరవేని నర్సయ్య, S/o. ఎల్లయ్య, R/o. ఈదులగుట్టపల్లి , మానకొండూర్ మండలం గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్ట్‌సెటిల్‌మెంట్ డీడ్ నెం. 32/2020 ద్వారా పొందియున్నారు. ఇట్టి డాక్యుమెంట్ విషయంలో గాని ఇట్టి లోన్ విషయంలో గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న ఏడు 7 రోజుల్లో బ్యాంక్ వారిని సంప్రదించగలరు. ఇట్టి ఇంటికి హద్దులు: తూర్పు: 12 ఫీట్ల వెడల్పు గల గురువారెడ్డి ఇల్లుకు దారి, పడమర: దాసరి రాధాకృష్ణారెడ్డి గారి భాగీస్థలం, ఉత్తరం: ఎ. గురువారెడ్డి గారి ఇల్లు, దక్షిణం: సి.సి. రోడ్డు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT HUZURABAD
O. S. No. (23) of 2024
Between:
Kosana Anantha Reddy ...Plaintiff.
AND
Vemuganti Dhasharatham ...Defendant
To,
Vemuganti Dhasharatham, Aged: 55 years, R/o. H.No. 20-185, Vidhyanagar locality of Huzurabad Town and mandal proper of Karimnagar district. ...Defendant

Whereas the Plaintiff above named has filed the above Suit O.S. No. 23 of 2024 for Specific Performance of Agreement of Sale dated 01-03-2024 on the file of the Hon'ble Senior Civil Judge at Huzurabad along with a Petition I.A. No. 35 of 2025 and the above Suit along with the said I.A.No. 35 of 2025 is posted to 25-03-2025 for your appearance and Written Statement and for Counter in the said I.A.

Therefore. take notice that the above Suit O.S. No. 23 of 2024 along with the said I.A. No 35 of 2025 on the file of the Hon'ble Senior Civil Judge at Huzurabad is posted to 25-03-2025 for your appearance and Written Statement and for Counter in the said I.A. In case of default, the Suit will be heard and determined in your absence.

// By Order of the Hon'ble Court //
Sd/- **M.S. VARMA,** Advocate
Karimnagar. Cell: 8686337771

ముందస్తు ఉమెన్స్ డే వేడుకలు


అన్నారంలో షార్ట్ ఫిలీం నటిని సన్మానిస్తున్న సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ రంగు భాస్కరాచారి

కమాన్‌చౌరస్తా/మానకొండూర్ రూరల్/ చొప్పదండి/ చిగురుమామిడి/ హుజూరాబాద్/ వీణవంక, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని మహిళాడిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత-లింగ వివక్ష అంశంపై ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. తర్వాత ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. వరలక్ష్మి మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ జీవశాస్త్ర విభాగాధిపతి మనోజ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

● మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో కరీంనగర్ షార్ట్ ఫిలీం నటి, టీవీ నటి సీతా మహాలక్ష్మికి నటుడు కేశిరెడ్డి కనకారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి హాజరై శాలువాలతో సన్మానించారు. వినీత, లక్ష్మి, జలజ, మౌనికను సైతం సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కరాచారి మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళల ప్రాధాన్యత పెరుగుతున్నదని, అన్ని రంగాల్లో వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మియాపురం లక్ష్మణాచారి, షార్ట్ ఫిలిం డైరెక్టర్ వాయు కుమార్, స్వామి గౌడ్, శివ తదితరులు పాల్గొన్నారు.

● చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాల, కొలిమికుంట గ్రామంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయినులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. శాలువాలతో సన్మానించారు. కార్యక్రమానికి వీణాధరి పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● చిగురుమామి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయినులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్, హెచ్‌ఎం అప్పాల సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయసేవా పథకం, కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మహిళా సాధికారతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఏ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

● వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాగంపేట చంద్ర శేఖర్‌రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు నాంచారి విమల, పుష్పలత, పద్మావతిని సన్మానించారు. ఉపాధ్యాయులు రాచర్ల సంపత్, అయిలేని కరుణాకర్‌రెడ్డి, తిరుకచ్చి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపట్టి.. అభిమానం చాటి

వృద్ధులకు ఆహారం పంపిణీ చేస్తున్న సభ్యులు

కమాన్‌చౌరస్తా, మార్చి 7 : వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ట్రస్ట్, శ్రీ రామాలయం చైర్మన్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిట్టి మల్ల శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు జీడిగె సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆకుల మోహర్, కోశాధికారి ఉప్పల అమర్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా, టవర్ సర్కిల్‌లో 300 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. అలాగే, స్థానిక గాంధీ రోడ్డు రామాలయం యువజన సంఘం సభ్యులు 200 మంది సభ్యులకు అల్పాహార వితరణ చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమానికి రూ.10 వేల విలువైన నిత్యావసర సరుకులు అందజేశారు. గోగుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్‌లో రోగుల సహాయకులకు అన్నప్రసాద వితరణ చేశారు. కవ్వంపల్లి శ్రీనివాస్ సోదరి కవ్వంపల్లి శిరీష వివాహానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమాల్లో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, కోశాధికారి పడగంటి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు జీడిగె సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆకుల మేహర్, కోశాధికారి ఉప్పల అమర్, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, సంకట్ట కన్వీనర్ రాచమల్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థిని ప్రతిభ

కొత్తపల్లి, మార్చి 7 : జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో డీఈవో ఆధ్వర్యంలో తొమ్మిదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలో మండలంలోని ఎలగందుల జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థిని ఆర్ రిషిత పటేల్ జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకుతో పాటు గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు తుమ్మ ఆనందం పేర్కొన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఒలోఫర్స్ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం సంతోషంగా ఉందన్నారు. రిషిత పటేల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

శాతవాహన సర్జన్స్ అధ్యక్షుడిగా వాసుదేవ శ్రీనివాస్

విద్యానగర్, మార్చి 7: కరీంనగర్ జిల్లా సర్జన్స్ అందరిని ఒకే చత్రం కిందికి తెస్తూ శుక్రవారం మైత్రి హోటల్‌లో జరిగిన సమావేశంలో కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ ఆవిర్భవించింది. ప్రెసిడెంట్‌గా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ (వాసుదేవ హాస్పిటల్), సెక్రటరీగా డాక్టర్ వి. మంగీలాల్, ట్రెజరర్‌గా డాక్టర్ సాయి ప్రసాద్, ఇతర కార్యవర్గ సభ్యులను సర్జన్స్ ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్‌తో పాటు ఐఎంఏ కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ నరేశ్, టీఎస్ ఎంసీ మెంబర్లు డాక్టర్ బండారి రాజ్ కుమార్, డాక్టర్ అమిత్, తానా కరీంనగర్ ప్రెసిడెంట్ డాక్టర్ చాట్ల శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర తానా ప్రెసిడెంట్ డాక్టర్ సురేశ్, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు, లయన్స్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

జనఔషధి దినోత్సవం

హుజూరాబాద్, మార్చి 7: మండలంలోని చెల్పూర్, జమ్మికుంట మండలంలోని వావిలాల పీహెచ్‌సీలో శుక్రవారం జనఔషధి దినోత్సవం నిర్వహించారు. చెల్పూర్‌లో కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు మాట్లాడుతూ, ప్రధానమంత్రి భారతీయ జనఔషధి పరియోజన కింద 50శాతం తక్కువకు మందులు మార్కెట్లో లభిస్తాయని తెలిపారు. దీనికోసం పెద్ద ఎత్తున మెడికల్ షాపులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇక్కడ వైద్యాధికారులు మధు, రాజేశ్, వైద్యులతో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్ ఉన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి, మార్చి 7: పట్టణ ప్రజలు ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ఈ నెల 31లోగా ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించే వారికి 25శాతం రాయితీ కూడా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు.

ఘనంగా అహల్యాబాయి హోల్కర్ జయంతి

కమాన్‌చౌరస్తా, మార్చి 7: జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో లోకమాతా దేవి అహల్యాబాయి హోల్కర్ జయంతి ఉత్సవాలను అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లోకమాతా దేవి అహల్యా బాయి హోల్కర్ చేపట్టిన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, కామర్స్ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్ గోపీకృష్ణ, ఏసీవో బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సారార్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

కమాన్‌చౌరస్తా, మార్చి 7 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నుస్తులాపూర్‌లోని కరీంనగర్ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రాన్ని సందర్శించారు. పాల శీతలీకరణ, బ్యాక్టీరియా గుర్తింపు పరీక్షలు, పాల నుంచి వెన్న తీసే ప్రక్రియ, పాలు పెరుగుగా మార్చే విధానం, ప్యాకింగ్ విధానాన్ని విద్యార్థులకు కేంద్రం నిర్వాహకులు ఏ చరణ్ రావు, ఏ శ్రీనివాసరావు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి, మేజర్ రేళ్ల సంజీవ్, ఉపన్యాసకులు టీ కరుణాకర్, కె. సునీత, పి. రాజేశ్, ఐ. గోపి, ఏ శంకరయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ముకరంపుర, మార్చి 7: నగరంలోని ఎన్పీడీసీఎల్ గెస్ట్ హౌస్‌లో డాక్టర్ రాకేశ్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎస్ఈ మేక రమేశ్ బాబు శుక్రవారం ప్రారంభించారు. సంస్థ ఉద్యోగులు 135మందికి వైద్యులు పలు రకాల నేత్ర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఈలు కే ఉపేందర్, రాజం, చంద్రమౌళి, పీవో బీ చంద్రయ్య, ఏడీఈలు, హాస్పిటల్ సిబ్బంది అజయ్ కుమార్, సాగర్, అఖిల, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

యూనియన్ బ్యాంకు ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

విద్యానగర్, మార్చి 7: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్ని పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల ఎంప్లాయీస్, ఆఫీసర్స్, యూనియన్ నాయకులు యూనియన్ బ్యాంకు రీజనల్ బ్యాంకు ఆఫీస్ ఎదుట నిరసన తెలిపారు. 5 రోజుల పని దినాలు అమలు చేయాలని, బ్యాంకుల్లో వెంటనే రిక్రూట్‌మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24, 25 తేదీలో దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు. నిరసనలో 150 మంది ఉద్యోగులతో పాటు సమన్వయ కమిటీ సెక్రటరీ దామోదర్, అధ్యక్షుడు నిఖిల్, వెంకటేశ్, హరికృష్ణ, మహేందర్, రాకేశ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

హైనా దాడిలో దూడ మృతి

చిగురుమామిడి, మార్చి 7: సుందరగిరి గ్రామంలో హైనా దాడిలో దూడ మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు జీల మల్లేశ్ యాదవ్ గురువారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్ద ఆవుతోపాటు రెండు దూడలను కట్టివేసి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లిన అతడికి ఆవుతో పాటు ఒకే దూడ కనిపించింది. అనుమానం వచ్చి, చుట్టూ పరిసర ప్రాంతాలతో పాటు మక్క చెనులో పరిశీలించగా దూడ మృతిచెంది కనిపించింది. హైనా దాడిలో దూడ చనిపోయినట్లు గుర్తించి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించాడు. కాగా, ఇటీవల వరుసగా హైనా దాడులు జరుగుతున్నప్పటికీ రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పశువులు మృతి చెందుతున్నాయని ఎస్ఎఫ్‌వో శేఖర్ అన్నారు. పశువుల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, లేకపోతే వాటిని పాకలోనే కట్టివేయాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 7: నగరంలోని టౌన్-9 సెక్షన్ పరిధిలో సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30నుంచి 11గంటల వరకు కట్ట రాంపూర్, వినాయకనగర్, గిద్దెపెరు మాండ్లు ఏరియా, గౌతమీ నగర్, హనుమాన్ నగర్, ప్రొఫెసర్ నగర్, తిరుమల నగర్, అల్కాపురి కాలనీ, కోతి రాంపూర్ మెయిన్ రోడ్, ఉజ్వల పార్కు ఏరియా, హనుమాన్ నగర్, గణేశ్ నగర్, బైపాస్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

వీణవంక, మార్చి 7: మండలంలోని పోతిరెడ్డిపల్లి 33కేవీ లైన్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం వివిధ గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వీణవంక ఏఈ సుర్వేశ్వరాచారి ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వీణవంక, నర్సింగాపూర్, లస్మక్కపల్లి, రెడ్డిపల్లి, బ్రాహ్మణపల్లి, శ్రీరాములపేట, కొత్తపల్లి, అచ్చంపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

హుజూరాబాద్, మార్చి 7: హుజూరాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలోని తమ్మనపల్లి, బోర్నపల్లి, కొత్తపల్లితో పాటు పట్టణంలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా శనివారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12వరకు కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రభుత్వ వృద్ధాశ్రమానికి కూలర్ల వితరణ

విద్యానగర్, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్ ఐసీ ఉద్యోగుల సంఘం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ అనాథలు, వికలాంగుల ఆశ్రమానికి రెండు బ్లూ స్టార్ కూలర్లు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్‌వీ ప్రసాద్ రావు సామాజిక బాధ్యతతో యూనియన్ మహిళా విభాగం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. మహిళా విభాగం కన్వీనర్ వాణి మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా ప్రతి మహిళా దినోత్సవం రోజున తమవంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనియన్ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్ రావు, వామన్ రావు మహిళలకు ముందస్తుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు సూర్యకళ, బసవేశ్వర్, అనుపమ, శ్రీలత, మహిళా విభాగం నాయకులు సుధారాణి, శ్రీదేవి, శ్రీలత, డీవో యూనిట్ నాయకులు ప్రభాకరాచారి, మహేశ్, శ్రీదేవితో పాటు ఆశ్రమం వార్డెన్ రాధిక, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

క్లాసుల సమయంలో ఎస్‌యూ స్టడీ హాల్‌కు లాక్

ఓపెన్ చేయాలని అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ వద్ద విద్యార్థుల ధర్నా

కమాన్‌చౌరస్తా, మార్చి 7: శాతవాహన యూనివర్సిటీలోని మెయిన్ స్టడీ హాల్‌ను క్లాస్‌ల సమయంలో మూసివేస్తుండడంతో విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్, యూనివర్సిటీ విద్యార్థులు వెంకటేశ్, రోహిత్ మాట్లాడుతూ, స్టడీ హాల్‌ను మూసివేస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అనంతరం ర్యాలీగా వీసీ వద్దకు వెళ్లి కలువగా, సమస్య పరిష్కరిస్తామని వైస్ చాన్స్‌లర్ ఉమేశ్ కుమార్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో విద్యార్థులు రోహిత్, గంగాధర్, విజయ్, రాకేశ్, సందీప్, వసంత్, కళ్యాణి, సౌజన్య, భార్గవి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదువాలి

గంగాధర, మార్చి 7: మండలంలోని ర్యాలపల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన తాజా మాజీ ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కన్నవారికి, ఊరికి, పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు మంజులవాణి, జయశ్రీ, రుద్రమదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ

గంగాధర, మార్చి 7: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతేడాది కాలంలో మండలంలోని 33 గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులపై తనిఖీ బృందం సభ్యులు తయారు చేసిన నివేదికలను సామాజిక తనిఖీలో వెల్లడించారు. పనులు, చెల్లించిన కూలి, పెండింగ్ చెల్లింపులు, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీధర్, ఎంపీడీవో రాము, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పోషకాలతోనే రక్తహీనత దూరం

శంకరపట్నం, మార్చి 7: మహిళలు సరైన పోషకాలు తీసుకోవడం ద్వారా రక్తహీనతకు దూరంగా ఉండవచ్చని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, అరుణ తెలిపారు. శుక్రవారం సభలో భాగంగా కేశవపట్నం, గద్దపాక అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల తల్లులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్, సీహెచ్‌వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

డప్పు చప్పళ్లతో పన్నుల వసూలు

ముత్తారం గ్రామంలో డప్పు చప్పుళ్లతో పన్నులు వసూలు చేస్తున్న జీపీ సిబ్బంది

శంకరపట్నం, మ